# కాంగ్రెస్‌పై రైతన్నల ఆగ్రహం

- రైతు బంధు సాయం నిలిపివేసే కుట్రపై కన్నెర్ర
- హస్తం పార్టీ దిష్టి బొమ్మలను దహనం చేసిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



తాండూర్ ఐబీలో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు



నెన్నెల : పొలంలో నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

తాండూర్, అక్టోబర్ 27: కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న.. రైతు వ్యతిరేక వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు తాండూర్ మండల కేంద్రం ఐబీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతు బంధు ఆపాలని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడం రైతులను నిండా ముంచినట్లేనని తెలిపారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక వైఖరిని ప్రజలంతా ఖండించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బీమా, రైతు బంధు బంద్ చేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే వారిని తరిమికొట్టాలని రైతులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిరంగి శంకర్, నాయకులు మహేందర్ రావు, శంకర్, జాడి పోశం, ఎండీ గౌస్, జావేద్, సార్ల తిరుపతి, రేపాక రమేశ్, దేవరకొండ రాజన్న, గజ్జెల సాయి, ఎల్పుల రాజు, ఖలీం, నియాజ్, ముజాయిద్, పెరుగు గులాబ్, సోషల్ మీడియా వారియర్ శివ, ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ తీరుపై నల్లజెండాలతో రైతుల నిరసన**

నెన్నెల,అక్టోబర్27: రైతు బంధు నిలిపి వేయాలని ఫిర్యాదు చేసి కాంగ్రెస్ నాయకుల తీరుకు నిరసననగా నెన్నెల మండల కేంద్రంలో పంట పొలాల్లో నల్లజెండాలు పట్టుకుని రైతులు నిరసన వ్యక్తం చేశారు. రైతులకు రైతుబంధు సాయం దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్ అన్నారు. రైతులకు సాయం అందకుండా చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రైతులు బొంద పెడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, ఎంపీటీసీ తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సర్పంచ్‌లు గొర్లపల్లి బాపు, బోయిని మల్లేశ్, ఎన్క మల్లయ్య, శివ ప్రసాద్, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, చీర్ల మొండన్న, కామెర శ్రీనివాస్, దురిశెట్టి రవీందర్, స్వామి గౌడ్, పూదరి అంజన్న, చిలువేరు రమేశ్, దుర్గం మల్లేశ్, కృష్ణ స్వామి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



బెల్లంపల్లి రూరల్ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 27: బెల్లంపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పోచమ్మగడ్డ రహదారిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన నిరసన తెలిపారు. రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ గోమాస శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, ఎంపీటీసీ పీ సుభాష్‌రావు, సర్పంచులు వేముల కృష్ణమూర్తి, కారుకూరి వెంకటేశ్, రాజమొగిళి, గుర్రాల రాజమల్లు, గాజుల రంజిత వెంకటేశ్వర్‌గౌడ్, అశోక్‌గౌడ్, మాధవీశ్రీనివాస్, ఎంపీటీసీ శకుంతల వెంకటేశ్, మల్లేశ్, రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇప్పరవి, నాయకులు సత్యనారాయణ, రమేశ్, సంతోష్, విశాల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

బెల్లంపల్లి, అక్టోబర్ 27: బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ గుడి మూలమలుపు వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నెన్నెల మండలానికి వెళ్తున్న ఎమ్మెల్యే వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

## తాండూర్ లో ఘనంగా గ్యార్మీ జెండా పండుగ

తాండూర్, అక్టోబర్, 27 : తాండూర్‌లోని జామా మసీదు ఇమామ్ అబ్దుల్ కరీం సాబ్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో గ్యార్మీ పండుగ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్యార్మీ కమిటీ సభ్యులు దాదాపు 200 మంది జెండాలతో ఊరేగింపుగా గౌసేపాక్ దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుక్రవారం ఉదయం అన్నదానం చేశారు. తాండూర్, ఐబీ తంగళ్లపల్లి మసీదుల వద్ద సైతం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## వైద్యం వికటించి ఆర్ఎంపీ మృతి

- మంచిర్యాలలోని ప్రైవేట్ దవాఖానలో ఘటన
- వైద్యుల నిర్లక్ష్యంతోనేనంటూ కుటుంబ సభ్యుల ధర్నా
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



గణేశ్ దవాఖాన వైద్యుడితో వాగ్వాదానికి దిగిన కుటుంబ సభ్యులు

మంచిర్యాల ఏసీసీ/తిర్యాణి, అక్టోబర్ 27: వైద్యం వికటించడంతో ఆర్ఎంపీ మృతి చెందిన ఘటన వివాదాస్పదంగా మారింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డాక్టర్ గణేశ్ రాథోడ్ దవాఖాన (శ్రీ గణేశ్ మల్టీ స్పెషాలటీ) వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆర్ఎంపీ మృతి చెందాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు శుక్రవారం దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన దానపెల్లి రాజమౌళి (38)ఆర్ఎంపీగా పని చేస్తున్నాడు. ఆ గ్రామంలో వచ్చే క్రిటికల్ కేసులన్నింటినీ కొంతకాలంగా గణేశ్ రాథోడ్ దవాఖానకు రెఫర్ చేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో దసరా రోజున రాజమౌళికి తీవ్రమైన జ్వరం రావడంతో, తాను నమ్ముకున్న గణేశ్ దవాఖానకే తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించాడు. ఈ మేరకు దవాఖానలో చేరిన రాజమౌళికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు డెంగీ జ్వరంగా నిర్ధారించారు. ప్లేట్‌లెట్స్ కౌంట్ 87 వేలు ఉన్నాయని, ట్రిట్‌మెంట్ చేస్తే కోలుకుంటారని చెప్పారు. నాలుగు రోజుల పాటు పరిస్థితి బాగానే ఉందని చెప్పుకొచ్చిన వైద్యులు, గురువారం అర్ధరాత్రి ఒంటి గంటకు ప్లేట్‌లెట్స్ కౌంట్ 11 వేలకు పడిపోయాయని, పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ అపోలో దవాఖానకు తీసుకెళ్లాలని చెప్పారు. అంబులైన్స్ సైతం ఏర్పాటు చేయడంతో హుటాహుటిన కరీంనగర్‌కు తరలించారు. అప్పటికే రాజమౌళి బ్రేయిన్‌డెడ్ అయిందని అక్కడి వైద్యులు చెప్పారు. దీంతో గణేశ్ రాథోడ్ దవాఖాన వైద్యులు రోగి పరిస్థితి సరిగ్గా చెప్పకుండా పంపించడంతోనే మార్గ మధ్యలో రాజమౌళి మృతి చెందారని భార్య సుజాత, కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గణేశ్ దవాఖాన ఎదుట అంబులెన్స్‌లో మృతదేహాన్ని ఉంచి ధర్నాకు దిగారు. వైద్యుడు గణేశ్ రాథోడ్ రాజకీయాల్లో పడి..కొన్ని రోజులుగా గణేశ్ దవాఖాన లేకుండా డ్యూటీ డాక్టర్లను పెట్టుకొని వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన దవాఖాన యాజమాన్యంపై వైద్యారోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న మంచిర్యాల పట్టణ సీఐ రాజు.. ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వాహకులు డా.గణేశ్ రాథోడ్‌తో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులతో సైతం ఫోన్‌లో మాట్లాడించారు. పోలీసుల హామీ మేరకు బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన విరమించి మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లారు.

## గంజాయి సేవించిన వ్యక్తిపై కేసు

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 27: బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా కన్నాలబస్తీ పోచమ్మ గుడి దగ్గర పెర్కపల్లికి చెందిన సింగతి సురేందర్ గంజాయి సేవిస్తూ కనిపించాడు. పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. సురేందర్‌ను విచారించగా గంజాయి సేవించడంతో పాటు విక్రయిస్తున్నట్లు అంగీకరించడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు..

## పోలింగ్ బూత్‌లో ఏర్పాట్ల పరిశీలన

తాండూర్, అక్టోబర్ 27 : మండలంలోని అచ్చలాపూర్‌లో పోలింగ్ బూత్‌లలో ఏర్పాట్లను శుక్రవారం ఎంపీవో సత్యనారాయణ పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, ర్యాంప్‌ల రిపేర్, తదితర పనులు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శిని క్రాంతికుమార్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 27: బెల్లంపల్లి పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో శుక్రవారం ఎస్ఐలు రమేశ్, ప్రవీణ్‌కుమార్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బూడిదగడ్డబస్తీకి చెందిన తంగళ్లపల్లి వెంకటేశ్వర్లు సంచిలో 19 ఆఫీసర్ చాయిస్ మద్యం బాటిళ్లతో పట్టుబడినట్లు వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. పట్టుబడ్డ వెంకటేశ్వర్లును విచారించగా తన ఇంటి వద్ద బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నట్లు అంగీకరించినట్లు సీఐ తెలిపారు. పంచనామా నిర్వహించి వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## మ్యానిఫెస్టోపై ఇంటింటా ప్రచారం చేయాలి

- ప్రతి కార్యకర్తకూ అండగా బీఆర్ఎస్
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నెన్నెల, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం నెన్నెల లో మండల పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాయ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల వద్ద వెళ్లి మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లాలని పథకం తీరుపై వివరించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ పెంపుపై తెలుపాలన్నారు. రూ 400కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ప్రతి నెలా రూ.3వేలు అందించనున్నామని వివరించాలన్నారు. ప్రతి పక్ష పార్టీల వారు చేస్తున్న విష ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. కాంగ్రెస్ వస్తే రైతులు నష్ట పోతారని రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు రద్దు చేస్తారని రైతులకు వివరించాలని తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, ఎంపీటీసీ తిరుపతి, సర్పంచ్‌లు గొర్లపల్లి బాపు, బోయిని మల్లేశ్, ఎన్క మల్లయ్య, శివ ప్రసాద్, నాయకులు భీమాగౌడ్, రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, చీర్ల మొండన్న, కామెర శ్రీనివాస్, దురిశెట్టి రవీందర్, స్వామిగౌడ్, పూదరి అంజన్న, చిలువేరు రమేశ్, దుర్గం మల్లేశ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు**

వేమనపల్లి, అక్టోబర్ 27 : మండలంలోని గొర్లపల్లి, దస్నాపూర్ గ్రామాలకు చెందిన 80 మంది నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను బెల్లంపల్లిలో కలిశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు, మండల వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, నాయకులు కుడుకల శ్రీనివాస్, జాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం

బెల్లంపల్లి, అక్టోబర్ 27: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్‌ను బెల్లంపల్లి శాఖ గ్రంథాలయ పోటీపరీక్షల అభ్యర్థులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌ను శుక్రవారం బూడిదగడ్డ బస్తీలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులు పాల్గొన్నారు.



రేణికుంట్ల ప్రవీణ్‌ను సన్మానిస్తున్న పోటీ పరీక్షల అభ్యర్థులు